క్లుప్తంగా

ముగిసిన ధ్వజస్తంభ ప్రతిష్ట



ప్రతిష్టలో పాల్గొన్న భక్తులు

పీసీపల్లి: మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లిలో జరుగుతున్న సీతారాముల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట బుధవారంతో ముగిసింది. చివరి రోజు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ప్రతిష్ట జరిగే ప్రదేశంలో భక్తులు నాణేలు, నవధాన్యాలు, నవరత్నాలు వేశారు. ప్రతిష్ట అనంతరం భక్తులు పొంగళ్లు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

పొగాకు గరిష్ట ధర రూ.214

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి బుధవారం జమ్ములపాలెం, తుమాడు గ్రామాల రైతులు 814 బేళ్లను వేలానికి తీసుకురాగా 765 కొనుగోలయ్యాయి. 49 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర కేజీ రూ.214, కనిష్ట ధర రూ.161, సరాసరి ధర రూ.207.55 ధర పలికింది. వేలంలో మొత్తం 28 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

పొగాకు అత్యధిక ధర కేజీ రూ.213

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం అత్యధిక ధర కేజీ రూ.213 పలికింది. బుధవారం నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాల రైతులు 981 పొగాకు బేళ్లను వేలానికి ఉంచగా 903 కొనుగోలయ్యాయి. 54 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. అత్యల్ప ధర కేజీ రూ.150, సరాసరి ధర కేజీ రూ.209.57 పలికిందని వేలం కేంద్రం అధికారి ఎస్.రామారావు తెలిపారు.

ప్రీస్కూల్‌తో చిన్నారులకు మేలు

సింగరాయకొండ: అంగన్‌వాడీ ప్రీస్కూల్‌తో 3 నుంచి ఐదేళ్ల పిల్లలకు ఎంతో మేలని టంగుటూరు సీడీపీఓ సీహెచ్ మల్లీశ్వరి పేర్కొన్నారు. స్థానిక షాదీఖానాలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విద్యాభ్యాసం చేసే విధానంపై అవగాహన కల్పించారు. చిన్నారులకు పాఠ్య పుస్తకాలు అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు షేక్ రిజ్వానా, ఎస్‌వీ నాగలక్ష్మి, ప్రత్యేక శిక్షకులు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పొన్నలూరు: మండలంలోని శింగరబొట్లపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను స్థానిక పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై రాజారావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. జూదరులను అదుపులోకి తీసుకుని, రూ.1560 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

40 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్సై రాజారావు

పొన్నలూరు: మండలంలోని శింగరబొట్లపాలెం గ్రామం ముప్పాళ్ల అడ్డరోడ్డు వద్ద మద్యం సీసాలతో వెళ్తున్న వ్యక్తిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోనె సంచిలో మద్యం సీసాలు తీసుకెళ్తున్నారనే సమాచారంతో ఎస్సై దాసరి రాజారావు ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించగా అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 40 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

కల నెరవేరిన వేళ.. ఆనంద హేల

- కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు కేబినెట్ ఆమోదం
- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం
- సీఎం వైఎస్ జగన్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేకపోవడంతో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో బిక్కుబిక్కుమన్న ఉద్యోగులు ఇకపై దిగులు చెందకుండా విధులు నిర్వహించే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. బుధవారం తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే తీర్మానానికి మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. తమ సర్వీసును గుర్తించి రెగ్యులైజేషన్ చేస్తారని ఆశిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. గత సార్వత్రిక ఎన్నికల వేళ ప్రజాసంకల్ప పాదయాత్రలో కాంట్రాక్ట్ ఉద్యోగుల కష్టాలు విన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. సీఎం వైఎస్ జగన్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం కాంట్రాక్ట్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపింది.

18 ఏళ్ల కల నెరవేరింది



వైద్య ఆరోగ్యశాఖ లో 2003లో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్‌ఏ ఎల్) ఉద్యోగిగా చేరాను. 2005 నుంచి పర్మినెంట్ చేయాలని ఎన్నో ఉద్యమాలు చేశాం. దాదాపు 20 ఏళ్ల పాటు కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేశాను. ఎన్నికల సమయంలో నాయకులంతా పర్మినెంట్ చేస్తామని మోసం చేశారే గానీ ఎవ్వరూ పట్టించుకోలేదు. కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పర్మినెంట్ చేశారు. ఆయనకు కృతజ్ఞతలు.

– **ఆల్తాఫ్**, కాంట్రాక్టు ఉద్యోగి

జగనన్న మా జీవితాలను నిలబెట్టారు



21 ఏళ్లుగా హెల్త్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్నా. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా సమస్యను పట్టించుకోలేదు. నా ఉద్యోగం పర్మినెంట్ అవుతుందనే ఆశ కోల్పోయా. ఈ తరుణంలో జగనన్న తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం నా కుటుంబంలో వెలుగు నింపింది. జీవితానికి ఒక భరోసా వచ్చింది. జగనన్న రుణం తీర్చుకోలేనిది.

– **వనుకూరి కాంతారావు**, హెల్త్ అసిస్టెంట్, పెట్లూరు పీహెచ్‌సీ

మా కుటుంబం జగనన్నకు రుణపడి ఉంటుంది.



నేను 2007లో కాంట్రాక్టు పద్ధతిపై హెల్త్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరా. మమ్మల్ని రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వాలు హామీలిచ్చాయి కానీ కమిటీల పేరుతో కాలయాపన చేశారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మా కుటుంబం ఎప్పటికీ జగనన్నకు రుణపడి ఉంటుంది.

– **తోట శ్రీనివాసులు**, హెల్త్ అసిస్టెంట్, సింగరాయకొండ

మా కలను జగనన్న నెరవేర్చాడు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. నేను 2007లో వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా భీమవరం సబ్‌సెంటర్‌లో చేరాను. ఇప్పటికి 16 ఏళ్ల నుంచి కాంట్రాక్టు ఉద్యోగిగా చేస్తున్నారు. పర్మినెంట్ మా కలను జగనన్న నెరవేర్చాడు.

– **కోడూరి సురేష్**, కాంట్రాక్టు ఉద్యోగి

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



టంగుటూరు పీహెచ్‌సీ పరిధిలోని కారుమంచి సబ్ సెంటర్‌లో 2002 నుంచి పనిచేస్తున్నా. గత ప్రభుత్వాలు మమ్మల్ని మోసం చేశాయి. సీఎం జగనన్న ఇచ్చిన హామీ మేరకు మమ్మల్ని రెగ్యులర్ చేసినందుకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– **ఏలూరి సురేష్**, హెల్త్ అసిస్టెంట్, టంగుటూరు పీహెచ్‌సీ

సీఎం రుణం తీర్చుకోలేనిది



20 ఏళ్లకు పైగా వైద్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నా. ఎందరో ముఖ్యమంత్రులు వచ్చినా మమ్మల్ని రెగ్యులరైజ్ చేయలేదు. మా కష్టాలను గుర్తించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెగ్యులర్ చేయడం ఆనందంగా ఉంది. జగన్‌కు రుణపడి ఉంటాం.

– **బాషా**, ల్యాబ్‌టెక్నీషియన్, పామూరు

రుణపడి ఉంటాం



ఎన్నో ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా జీవనం కొనసాగిస్తున్నాం. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా కలను సాకారం చేశారు. ఆయనకు రుణపడి ఉంటాం.

– **టి ప్రేమ్ కుమార్**, ఫార్మసిస్టు, వెలిగండ్ల

ఆక్రమిత స్థలాలు పరిశీలించిన సబ్‌కలెక్టర్



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న సబ్‌కలెక్టర్ శోభిక

లింగసముద్రం: మండలంలోని పెదపవనిలో డొంకదారి వద్ద ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షాపులు నిర్మించడంతో దారి మూసుకుపోయిందని గ్రామస్తులు కొందరు కందుకూరు సబ్‌కలెక్టర్ శోభికకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేశారు. సబ్‌కలెక్టర్ వెంటనే ఆక్రమిత స్థలాన్ని పరిశీలించి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. అయితే ఆ స్థలం మాదని కోర్టుకు వెళ్లడంతో మళ్లీ ఆ స్థలాన్ని, నిర్మించిన షాపులను సబ్‌కలెక్టర్ మరోసారి పరిశీలించారు. అనంతరం పెదపవని-1, 2, పెంట్రాల గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగుల హాజరుపట్టీక, బయోమెట్రిక్ హాజరును, రికార్డులు తనిఖీ చేసి సూచనలు చేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ప్రతి సచివాలయంలో స్పందన నిర్వహించి, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులు, జగనన్నకు చెబుదాం స్పందనకు వచ్చిన అర్జీల గురించి తహసీల్దార్ టి.ప్రసాద్‌ను అడిగి తెలుసుకుని అర్జీదారుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో జరుగుతున్న భూముల రీసర్వే గురించి రెవెన్యూ సిబ్బందికి సూచనలు చేశారు. రీసర్వే వేగంగా నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ శేషుబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే బుర్రా పూజలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: మండలంలోని పట్టాభిరామపురంలో బుధవారం నాగార్పమ్మ తల్లి కొలుపుల తిరునాళ్ల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. తొలుత పట్టణంలో న్యాయవాది పాశం పిచ్చయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక పవిత్ర కల్యాణ మండపంలో జరిగిన బొప్పరాజు వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, రంగానాయకుల రెడ్డి, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే పీసీపల్లి మండలంలోని బుడ్డారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన సీతారాముల స్వామి నూతన దేవస్థానంలో బుధవారం జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పూజలు చేశారు. పెద ఇర్లపాడులో మంగళవారం రాత్రి జరిగిన అంకాళమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంపీపీ అత్యాల జఘన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతంరెడ్డి, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొగ్రారెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, ఓకేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధి బాట

పామూరు: మౌలిక వసతులు కల్పనతో గ్రామాలు అభివృద్ధి బాటపడుతున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కంబాలదిన్నెలో బుధవారం సాయంత్రం రూ..2.50 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సైడుకాల్వల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీలు పోలినేని శ్రీను, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కొల్లా రమణయ్య, పిచ్చాల తిరుపతిరెడ్డి, నక్కామాల్యాద్రిరెడ్డి, నీలం వెంకటేశ్వర్లు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పోలుబోయిన నరసింహారావు, యర్రగొర్ర నరసింహ పాల్గొన్నారు.

సబ్సిడీ గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

- పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి



విత్తనాలు పంపిణీ చేస్తున్న జేడీ కె.బేబీరాణి

టంగుటూరు: ప్రభుత్వం పాడి రైతులకు రాయితీపై అందిస్తున్న గడ్డి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి సూచించారు. మండలంలోని ఎం. నిడమానూరు పశువైద్య కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. వైద్యశాలలో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పశుపోషకులకు 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. రైతులకు పశు బీమా పథకం ఆవశ్యకతను వివరించారు. వేసవిలో పశువుల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి ధనలక్ష్మి, సహాయకులు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కిట్లు, పాఠ్య పుస్తకాలు పంపిణీ



పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ రంగయ్య

మర్రిపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న కిట్లు, పాఠ్యపుస్తకాలను ఆయ పాఠశాలల హెచ్‌ఎంలకు ఎంఈఓ ఈవీ రంగయ్య పంపిణీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలో 1 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న 4,406 మంది విద్యార్థులకు పంపిణీ చేసేందుకు జేవీకే కిట్లు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్‌బ్యాగ్‌లు, యూనిఫాం, సాక్సులు, షూ, బెల్ట్, నిఘంటువులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండంలోని 12 పాఠశాలలకు బుధవారం జేవీకే కిట్లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ బి.నాగేంద్రవదన్ తెలిపారు. మండలంలోని ఎస్ఎస్ కండ్రిక, వర్ధినేనివారిపాలెం, పచ్చవ, కామేపల్లి పంచాయతీల పరిధిలోని 12 పాఠశాలలకు ప్రధాన స్టాక్ పాయింట్ అయిన జరుగుమల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కిట్లు సరఫరా చేసినట్లు వివరించారు. సీఆర్పీలు, ఐఈఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


అవకతవకలకు పాల్పడితే చర్యలు



రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డుల్లో జరుగుతున్న ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ రేషన్ పంపిణీపై వార్డులోని వినియోగదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. మొబైల్ వాహనం ద్వారా జరుగుతున్న బియ్యం పంపిణీ లో ఎండీయూ ఆపరేటర్లు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొలత ప్రకారం, నాణ్యతా ప్రమాణాలతో సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. కౌన్సిలర్ రామనబోయిన శ్రీనివాసులు, పసుపులేటి అరుణోధర్, సయ్యద్ నాయబ్ రసూల్, ఎస్‌కే మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుజాబితా పారదర్శకంగా ఉండాలి



మాట్లాడుతున్న ఆర్డీవో అజయ్‌కుమార్

పామూరు: అర్హులైన ఓటర్ల వివరాలతో ఓటరు జాబితా నూరు శాతం పారదర్శకంగా ఉండేలా బీఎల్‌ఓలు అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని డివిజనల్ ఎన్నికల అధికారి, కనిగిరి ఆర్డీఓ తోట అజయ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం సాయంత్రం మండలంలోని బీఎల్‌ఓలకు ఓటరుజాబితా ప్రక్షాళనపై అవగాహన, సలహాలు, సూచనలు చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి బీఎల్‌ఓ విధిగా ఓటరు ఇంటికి వెళ్లి వారు నిజమైన ఓటరా కాదా క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. 80 ఏళ్ల వయసు పైబడిన వారి వివరాలు సేకరించాలన్నారు. ప్రతి ఓటరును ఆధార్‌కు అనుసంధానం చేయించాలన్నారు. విధులను సరిగ్గా నిర్వర్తించని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్డీఓ వారికి మెమో, షోకాజ్ నోటీసులు ఇవ్వాలని తహసీల్దార్‌కు సూచించారు. డీటీ పి.వెంకటేశ్వర్లు, ఆర్ఐ ప్రవీణ్, ఈఓఆర్డీ బ్రహ్మానందరెడ్డి, ఎన్నికల డీటీ సుధాకర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

హనుమంతునిపాడు: మండల పరిధిలో వేములపాడు సమీపాన కంభం, కనిగిరి రహదారిలో బైకు అదుపు తప్పి పడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం వేములపాడు లారీ కాటా వద్ద జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మార్కాపురం టౌన్‌కు చెందిన రాచర్ల శ్రీనివాసులు బైకుపై వెలిగండ్ల మండలం నాగులవరంలో ఉన్న కుమార్తె వద్దకు వెళ్తున్నాడు. రోడ్డు గుంటలో బైకు అదుపుతప్పి రోడ్డుపై పడి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డిపై దాడి

ఒంగోలు: స్థానిక దక్షిణ బైపాస్‌లోని పీఎల్ఆర్ కల్యాణ మండపంలో వివాహ వేడుకకు హాజరై తిరుగు ప్రయాణమవుతున్న సమయంలో సింగరాయకొండ శివరామిరెడ్డి హాస్పిటల్ వైద్యుడు బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిపై దాడి జరిగింది. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పీఎల్ఆర్ కల్యాణ మండపంలో సుభాని కుమారుడి రిసెప్షన్‌కు హాజరై తిరిగి వెళ్తుండగా కల్యాణ మండపం బయట కొంతమంది రాయితో దాడిచేసి గాయపరిచారు. దీనిపై తాలూకా పోలీసులకు ఆయన ఫిర్యాదు చేయగా, ఐపీసీ 324, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ Union Bank of India

సింగరాయకొండ బ్రాంచ్

ట్రంకు రోడ్డు, ఆర్‌టీసి బస్టాండు దగ్గర, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్-523101

ఫోన్ నెం.8210009657, ఇ-మెయిల్ : UBIN0805092@UNIONBANKOFINDIA.BANK

స్వాధీనత ప్రకటన

(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన **తేది.03.06.2023**న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డ్ ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

1 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీ బాపట్ల హరి ప్రసాద్, తండ్రి : బాపట్ల ఆంజనేయులు,** పెద్ద గొల్లపాలెం, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101. **2. శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య,** మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101.
డిమాండ్ నోటీసు తేది : **13-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.7,51,799/- (అక్షరాలా ఏడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : **ఐటమ్ నెం.1 :** ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.13, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 20 అ.లు రోడ్డు-24 అడుగులు, **పడమర :** 20 అ.లు రోడ్డు-24 అడుగులు, **ఉత్తరం:** ప్లాటు నెం.14 యొక్క స్థలం - 55 అడుగులు, **దక్షిణం :** ప్లాటు నెం.12 యొక్క స్థలం-55 అడుగులు.
ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.14, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, **పడమర :** 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, **ఉత్తరం :** ప్లాటు నెం.15 యొక్క స్థలం - 55 అడుగులు, **దక్షిణం :** ప్లాటు నెం.13 యొక్క స్థలం - 55 అడుగులు.
ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం, కనుమళ్ల గ్రామ పంచాయితీ, ప్లాటు నెం.15, సర్వే నెం.380/1ఎ వద్ద 146.60 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, **పడమర :** 20 అ.లు రోడ్డు - 24 అడుగులు, **ఉత్తరం :** ప్లాటు నెం.16 యొక్క స్థలం - 55 అడుగులు, **దక్షిణం :** ప్లాటు నెం.13 యొక్క స్థలం - 55 అడుగులు.

2 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి : అంజి రెడ్డి,** 4-56, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. **2. శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి : సుధాకర రెడ్డి,** 4-56, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523101. **3. శ్రీ గుండాల విజయ భాస్కర్, తండ్రి : వెంకటేశ్వర రెడ్డి,** ఇంటి నెం.4-40, వెంకటేశ్వర కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, -523101.
డిమాండ్ నోటీసు తేది : **31-10-2022** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2022 నాటికి రూ.13,88,157/- (అక్షరాలా పదమూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, సింగరాయకొండ రెవిన్యూ మండలం, మూలగుంటపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.50/4,56/1 మరియు 57/1 లో 290 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు ఏదైనా నిర్మాణం చేయడంతో సహా యావత్తు ఆస్తి **శ్రీ చల్లా కృష్ణా రెడ్డి, తండ్రి : అంజి రెడ్డి మరియు శ్రీ అలవల తిరుమల రెడ్డి, తండ్రి : సుధాకర రెడ్డి** గారి పేరున ఉన్నది. **హద్దులు : తూర్పు :** బజారు, **దక్షిణం :** ప్లాట్ నెం.56 లో స్థలం, **పడమర:** లింగా రెడ్డి ఆంజనేయ ప్రసాద్ రెడ్డి గారి స్థలం, **ఉత్తరం :** ప్లాట్ నెం.54 లో స్థలం.

3 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త : జి.నరసారెడ్డి,** వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101. **2. శ్రీ గుండల విజయభాస్కర రెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి,** వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : **13-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.9,00,515.00 పై (అక్షరాలా తొమ్మిది లక్షల ఐదు వందల పదిహేను రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, 2వ లైన్, వెంకటేశ్వర గిరిజన కాలనీ, 4వ బ్లాకు, అసెస్‌మెంట్ నెం.193, డోర్ నెం.4-35, సర్వే నెం.40/2ఎ వద్ద 193.60 చ.గ.లు విస్తీర్ణం గల భూమి & ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము శ్రీమతి గంగవరపు కృష్ణవేణి, భర్త : జి.నరసారెడ్డి గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** షేక్ ఫుకిసాహెబ్ గారి ఇల్లు-79.3 అడుగులు, **పడమర:** కుమారి స్థలము-79.3 అడుగులు, **ఉత్తరం:** రోడ్డు-22 అడుగులు, **దక్షిణం :** గుండ్ల రామిరెడ్డి గారి ఇల్లు-22 అడుగులు.

4 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీమతి గుండల రజని, భర్త : జి.విజయభాస్కర రెడ్డి,** వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101., **2. అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి : ఎ.నారాయణ,** దూబగుంట, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పిన్-523105.
డిమాండ్ నోటీసు తేది : **02-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.12,61,737.00 పై (అక్షరాలా పన్నెండు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, దూబగుంట ఏరియా, సర్వే నెం.81/18 వద్ద 299 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి : ఎ.నారాయణ గారికి చెందినది.
హద్దులు : తూర్పు : గుండవరపు మాల్యాద్రి గారి స్థలము-61 అడుగులు, **పడమర :** గొర్రెపాటి రమేష్ నాయుడు స్థలము-61.4 అడుగులు, **ఉత్తరం :** 10 అడుగుల వెడల్పు బజారు-41 అడుగులు, **దక్షిణం :** గుండవరపు మాల్యాద్రి గారి స్థలము - 47 అడుగులు.

5 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు,** ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101, **2. శ్రీ కొల్లై సాంబశివరావు, తండ్రి : కె.నరసింహ రావు,** ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : **02-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.12,61,737.00 పై (అక్షరాలా పన్నెండు లక్షల అరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 260 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** రోడ్డు, **పడమర :** పలివర్తి అప్పల రాజు మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం :** కనమర్లపూడి పున్నారావు గారి స్థలము, **దక్షిణం :** శ్యామల వెంకటేశ్వర్లు గారి స్థలము.

6 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీ కొల్లై సాంబశివరావు, తండ్రి : కె.నాగరసింహారావు,** ఇంటి నెం.1-88, పాత సింగరాయకొండ గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101. **2. శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు,** ఇంటి నెం.2-111, ట్రంక్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా, పిన్-523101.
డిమాండ్ నోటీసు తేది : **02-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.9,93,922.00 పై (అక్షరాలా తొమ్మిది లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, మూలగుంటపాడు గ్రామం, సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ దగ్గర, పట్టా నెం.80, 4వ వార్డు, సర్వే నెం.48 వద్ద 255.127 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు శ్రీమతి కనమర్లపూడి సరోజనమ్మ, భర్త : కె.పున్నారావు గారికి చెందినది. **హద్దులు: తూర్పు :** రోడ్డు, **పడమర :** పి.అప్పల రాజు మరియు సక్కా సుబ్బులు మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం :** మట్టా రమేష్ గారి స్థలము, **దక్షిణం :** కనమర్లపూడి సరోజనమ్మ గారి స్థలము.

7 ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : **1. శ్రీమతి కుంచాల వెంకటరత్నం, భర్త : కోటేశ్వర రావు,** ఇంటి నెం.7-345, గోపాల్‌నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్-523101. **2. తన్నీరు వెంకటప్రతాప్, తండ్రి : వెంకటేశ్వర్లు,** ఇంటి నెం.73378, శ్రీరామ్‌నగర్, వడ్డేపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా, పిన్ - 523101. **3. శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : వెంకట సుబ్బయ్య,** మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా, పిన్ - 523101.
డిమాండ్ నోటీసు తేది : **13-03-2023** — స్వాధీనత తేది : **03-06-2023**
బకాయి మొత్తం : **తేది.31.01.2023 నాటికి రూ.11,42,067.00 పై (అక్షరాలా పదకొండు లక్షల నలభై రెండు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే)** అగ్రిమెంట్స్ ప్రకారం జమకూడు వడ్డీ + ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, కొండముడుసుపాలెం గ్రామం, ప్లాటు నెం.193, సర్వే నెం.లు 87, 92/ఎ4, 90/2, 90/5, 90/7, 90/1, 90/4, 90/8, 90/3, 90/6, 86/1, 93/1, 93/2, 89 ల వద్ద 283.22 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ ప్లాటు యావదాస్తి శ్రీ నల్లాపుల రవికుమార్, తండ్రి : కె.వెంకట సుబ్బయ్య గారికి చెందినది.
హద్దులు : తూర్పు : ఇతరుల భూమి - 33 అడుగులు, **పడమర :** 24 అ.లు వెడల్పు బజారు - 33 అడుగులు, **ఉత్తరం :** ఇతరుల భూమి-79.9 అడుగులు, **దక్షిణం :** ప్లాటు నెం.194 - 74.9 అడుగులు.

తేది : 03-06-2023, ప్రదేశం : సింగరాయకొండ — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్